క్లుప్తంగా

ఆలయంలో మాజీ మంత్రి పూజలు



మల్కపేట ఆలయంలో ఆనందరావు

కోనరావుపేట: మల్కపేటలోని సీతారామాలయంలో మాజీ మంత్రి చల్మెడ ఆనందరావు, కరీంనగర్ చల్మెడ ఆస్పత్రి చైర్మన్ చల్మెడ లక్ష్మీనర్సింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. గ్రామాభివృద్ధి కోసం నాయకులు, ప్రజలతో చర్చించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఆరె మహేందర్, శివతేజ, అక్కెనపల్లి కరుణాకర్ తదితరులున్నారు.

యూత్ కాంగ్రెస్ బలోపేతం



శివచరణ్‌రెడ్డితో నరేశ్

ముస్తాబాద్: క్షేత్రస్థాయిలో యువజన కాంగ్రెస్ బలోపేతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డి సూచించారని ముస్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంజానీ నరేశ్ తెలిపారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన శివచరణ్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న రాములు

సిరిసిల్లటౌన్: మున్సిపల్, కాంట్రాక్ట్–ఔట్ సోర్సింగ్ కార్మికులకు 11వ పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు కోరారు. ఆదివారం సిరిసిల్లలోని కార్మిక భవనంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో మాట్లాడారు. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల మున్సిపల్ కార్మికులకు రావాల్సిన, ఆగిపోయిన నాలుగు నెలల వేతనాలను చెల్లించాలన్నారు. ఏఐటీయూసీ నాయకులు అజ్జ వేణు, పంతం రవి పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

బోయినపల్లి: వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చెప్పమాధవుని లక్ష్మి–రామరాజు దంపతులు గ్రామానికి చెందిన సుమారు 35 మంది నిరుపేద వృద్ధులకు ఆదివారం ఉచితంగా ఉలన్ రగ్గులు(దుప్పట్లు) పంపిణీ చేశారు.

అశ్రునయనాల మధ్య రైతు అంత్యక్రియలు



ఎల్లారెడ్డిపేట: విద్యుదాఘాతంతో శనివారం రాత్రి పొలంలోనే మృతిచెందిన రైతు ఎడ్ల నర్సయ్య అంత్యక్రియలు ఆదివారం అశ్రునయనాల మధ్య జరిగాయి. మృతుడి కొడుకు ఎడ్ల సందీప్‌ను వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పరామర్శించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ సీనియర్ లీడర్ అందె సుభాష్, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నేవూరి వెంకటనరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఏలూరు రాజయ్య, బండారి బాల్‌రెడ్డి, మీసం రాజం, ఏజీపీ పసుల కృష్ణ, నంది కిషన్, డాక్టర్ వనం ఎల్లయ్య పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ



ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లింగాల అంజాగౌడ్ సతీమణి ఇటీవల మృతిచెందగా.. కాంగ్రెస్ నాయకులు పలువురు ఆదివారం పరామర్శించారు. వారి కుమారులు లింగాల యాదగిరి, స్వామిలను పరామర్శించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నల్ల పరశురాములున్నారు.



దత్త ఆలయంలో పూజలు

బోయినపల్లి: మిడ్ మానేరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో వరదవెల్లి గుట్టపై వెలసిన శ్రీగురు దత్తాత్రేయస్వామి ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చారు. బోటు ద్వారా ఆలయానికి చేరుకున్న భక్తులకు పూజల అనంతరం ఆలయ కమిటీ వారు ప్రసాద వితరణ చేశారు. పూజారి రత్నాకరశర్మ తదితరులున్నారు.

అమ్మవార్లకు బోనాలు

తంగళ్లపల్లి: మండెపల్లి గ్రామంలో గంగపుత్రుల ఆధ్వర్యంలో పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ తల్లుల బోనాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని గంగపుత్రులతోపాటు హైదరాబాద్ నుంచి తరలివచ్చిన వారితో పండుగ వాతావరణం నెలకొంది. రెండు రోజులపాటు బోనాల జాతర సాగనున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.





పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేములవాడ అర్బన్: వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేయాలని పాఠశాల రిటైర్డ్ హిందీ టీచర్ వాసాలమర్రి విట్టల్ సూచించారు. వేములవాడ భీమేశ్వర వీధిలోని బాలాంబిక సాధనములో జరిగిన ఎస్ఎస్సీ 1974 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 70 సంవత్సరాలు నుంచి ఇక్కడ హైస్కూల్ దాదాపు 50 గ్రామాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు విద్యా బోధన సౌకర్యం కల్పించిందన్నారు. గురువులు విట్టల్, దేవేంద్రం, కామారపు సాంబశివరావును పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఉపాధ్యాయుల సాంబశివుడు, డాక్టర్ పోలాస రమేశ్, డాక్టర్ కేశన్నగారి అశోక్–డాక్టర్ శ్రీదేవి, పెద్దిశోభ, ధనలక్ష్మి, రాగంపేట సామ్రాజ్యం, డా.శ్రీనివాస్, వేదాంతం ఉదయశ్రీ, తూమ్ లక్ష్మికాంతారావు, బుట్టా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్షలు వెచ్చించినా నిరుపయోగం



ఇల్లంతకుంట శ్మశాన వాటిక





శ్మశాన వాటికకు దూరంగా దహనం చేసే పీఠం, అలంకారప్రాయంగా బోరు బావి

- ఏళ్లుగా ఒక్కరినైనా దహనం చేయని శ్మశాన వాటిక
- చోరీకి గురైన బోరు మోటార్

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో శ్మశాన వాటిక నిరుపయోగంగా ఉంది. 2016లో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ.10లక్షలతో శ్మశాన వాటిక పనులు ప్రారంభించారు. పక్కనే వాగులో గ్రామ ప్రజలు శవాల దహన సంస్కారాలు చేస్తున్నారు. శ్మశాన వాటిక షెడ్డులో శవాలను కాల్చడం లేదు. ఏడు సంవత్సరాలుగా వినియోగంలో లేక షెడ్ భవనం శిథిలావస్థకు చేరింది. స్నానాల గదులు, హాల్, దింపుడు కళ్లం అన్నీ కూడా చెత్తాచెదారంతో పిచ్చి గడ్డితో నిండిపోయి ఉన్నాయి. మద్యం ప్రియులకు అడ్డాగా మారాయి. ప్రాంగణంలో మద్యం సీసాలు కనబడుతున్నాయి. వాటికలో స్నానాల కోసం ఏర్పాటు చేసిన బోరు మోటార్ గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తెలిపారు. ఈ బోరు నుంచి పైపులైన్ కనెక్షన్ గ్రామంలో నీటి సప్లయ్ చేసేందుకు వాడారు. బోరు మోటార్ కాలిపోవడంతో మోటార్ బయటకు తీసి పెట్టిన తర్వాత ఎవరో ఎత్తుకెళ్లినట్లు చెబుతున్నారు.

వాగులోనే దహనం



మృతదేహాలను కాల్చే పీఠం శ్మశాన షెడ్డుకు దూరంగా నిర్మించారు. మధ్యలో నీటి మడుగులు, దారి సక్రమంగా లేక ఎవరూ అటువైపు వెళ్లడం లేదు. శవాలను వాగులోనే దహనం చేస్తున్నారు.

– కానుపాక దుర్గయ్య, ఇల్లంతకుంట



ముస్తాబాద్: ఆవునూర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం చుట్టు రాళ్లు, పిచ్చిమొక్కలున్నాయి. ఉప కేంద్రానికి వచ్చే రోగులు, బాలింతలు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారు. కంకర రాళ్లు, భవనాల వేస్టేజీని ఉప కేంద్రం ఎదుట పారబోశారు. వాటిపై నడవాలంటే ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఆరోగ్య ఉప కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
బీరయ్య, ఎంపీడీవో, సెల్ నంబర్: 9676973358

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

వాహనాల తనిఖీ

వేములవాడరూరల్: నూతన సంవత్సరం వేడుకలు మరికొన్ని గంటల్లో రాబోతున్నాయి. పోలీసులు ముందస్తుగా తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యగా ఈ తనిఖీలు చేపట్టడంతో వాహనదారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఫాజుల్‌నగర్ ప్రాంతంలో ఎస్ఐ మారుతి తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి, ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడపొద్దని వారికి సూచించారు.

బోయినపల్లి: మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్సై దూలం పృథ్వీధర్‌గౌడ్ సూచించారు. ఆదివారం రాత్రి పలు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎవరి ఇంట్లో వారే ప్రశాంతంగా వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.



ఫాజుల్‌నగర్‌లో తనిఖీ చేస్తున్న ఎస్ఐ మారుతి

నిధుల మంజూరుపై హర్షం

కోనరావుపేట: మండలంలోని గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు నిధుల మంజూరుపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీసీ రోడ్లు, మురుగు కాలువ నిర్మాణం కోసం రూ.3.27కోట్లు ఉపాధి హామీ నుంచి మంజూరయ్యాయి.

చందుర్తి: మండల కేంద్రంలోని సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి ఈజీఎస్ నిధుల నుంచి రూ.3కోట్లు మంజూరయ్యాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, గ్రామ అధ్యక్షుడు దారం చంద్రం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

వేములవాడరూరల్: గతంలో ఎన్నడూ లేని విధంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ రూరల్ మండలానికి రూ.2.8కోట్లు మంజూరయ్యాయి. ఇంత పెద్ద మొత్తంలో ఈ పథకానికి నిధుల మంజూరు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితోనే జరిగిందని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అనుమతి లేని సిట్టింగులు

- పల్లెల్లో జోరుగా అర్ధరాత్రి వరకు..
- భయాందోళనలో గ్రామీణ ప్రజలు

వేములవాడరూరల్: గ్రామీణ ప్రాంతంలో జోరుగా పర్మిట్ రూంలను కొంతమంది అక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వట్టెంల, హన్మాజిపేట గ్రామాల్లో ప్రభుత్వ అనుమతులతో మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నారు. మిగతా గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిట్ రూంలను ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినా వారు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. చాలా గ్రామాల్లో ఇళ్ల మధ్య, కిరాణం షాపుల్లో నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో మహిళలు మద్యం ప్రియులను చూసి భయాందోళన చెందుతున్నారు. రాత్రి వరకు కూడా సిట్టింగులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

మండలంలోని కొన్ని ప్రాంతాల్లో మద్యం షాపుల పక్కనే సిట్టింగులను ఏర్పాటు చేసి కొనసాగిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా సిట్టింగులు నిర్వహిస్తూ అందులో మాంసాహారంతోపాటు ఇతర సామగ్రిని కూడా విక్రయిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్న సిట్టింగులో వన్యప్రాణుల మాంసంతో కూడా నడిపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా.. అందుబాటులో లేరు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లి గ్రామంలో జయ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కంటి జబ్బులతో బాధపడుతున్న 53 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. శస్త్ర చికిత్స అవసరమున్నవారికి కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. కంటి వైద్య నిపుణులు మోహన్‌కృష్ణ, జయశ్రీ, బానోత్ దినేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


అభాగ్యులకు అన్నదానం



ఆహారం అందిస్తున్న మై వేములవాడ ట్రస్టు ప్రతినిధి

వేములవాడ: రాజన్న ఆలయ పరిసరాల్లో ఉంటున్న అభాగ్యులకు మై వేములవాడ ట్రస్టు ప్రతినిధులు ఆదివారం అన్నదానం నిర్వహించారు. 1,345 రోజులుగా నిత్యం పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నామని, మిగిలిపోయిన అన్నం సైతం రాత్రివేళల్లో పేదలుండే ప్రాంతాలకు చేరుకొని ట్రస్టు సభ్యుల సహకారంతో పేదలకు పంచిపెడుతున్నామని ప్రతినిధులు మధు మహేశ్, పొలాస రాజేందర్, బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు తెలిపారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	01	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

రాజన్న గుడి వద్ద చిన్నారి అదృశ్యం



అద్విత

వేములవాడ: వేములవాడ రాజన్న గుడి వద్ద నాలుగేళ్ల అద్విత కనిపించడం లేదని చిన్నారి మామ గంగస్వామి ఆదివారం రాత్రి స్థానిక పోలీసులను ఆశ్రయించారు. నా సోదరి సింగారపు లాస్య మతిస్థిమితం సరిగా లేక ఈనెల 10న ఇంటి నుంచి కూతురు అద్వితతో కనిపించకుండా పోయిందని, ఈనెల 28న రాజన్న గుడి మెట్ల వద్ద తన సోదరి లాస్య, కోడలు అద్విత కనిపించినట్లు సమాచారమందడంతో ఆదివారం రాజన్న గుడి వద్దకు చేరుకొని గాలించామన్నారు. సోదరి లాస్య కనిపించగా, కోడలు అద్విత కనిపించడం లేదని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కోడలి ఆచూకీ తెలుసుకొని, తీసుకెళ్లిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గంగస్వామి విజ్ఞప్తి చేశారు.

ఆర్ఎంపీ అరెస్టు



మాట్లాడుతున్న డీఎస్పీ

ఎల్లారెడ్డిపేట: నిర్లక్ష్యంగా వైద్యం చేసి ఓ మహిళ మృతికి కారణమైన ఆర్ఎంపీ దేవేందర్‌ను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎల్లారెడ్డిపేట ఠాణాలో ఆదివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ పంచాయతీ పరిధిలోని తుర్కాశీపల్లికి చెందిన ఖాసీంబీ జ్వరంలో ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్‌కు చెందిన ఆర్ఎంపీ దేవేందర్ వద్దకు వెళ్లింది. ఆర్ఎంపీ దేవేందర్ నిర్లక్ష్యంగా వైద్యం చేయడంతో స్పృహ కోల్పోయింది. తాను చేసిన వైద్యంతోనే మహిళ పరిస్థితి విషమంగా మారిందని గ్రహించిన సదరు ఆర్ఎంపీ వైద్యుడు తన కారులో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేటలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాడు. చికిత్స పొందుతూ అదే రోజు ఆమె మరణించింది. మృతురాలి భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేసి ఆర్ఎంపీ వైద్యుడు దేవేందర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వివరించారు. వైద్యం తెలియని ఆర్ఎంపీల వద్దకు వెళ్లి చికిత్స పొందొద్దని సూచించారు. సీఐ శ్రీనివాస్, ఎస్సై రమాకాంత్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్, సింగారం, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు మాట్లాడారు. అంతర్పుల గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, కొండాపురం బాల్‌రెడ్డి, నర్సయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ పథకం అండగా నిలుస్తోందని పోతుగల్ ఏఎంసీ వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి అన్నారు. నామాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పలువురు బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. డీసీసీ ఉపాధ్యక్షుడు కొండం రాజిరెడ్డి, భానురెడ్డి, తాడెపు కొంరయ్య, దశరథం, మహేందర్, నవీన్‌గౌడ్, శివ, వంశీ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ చిన్నలింగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామానికి చెందిన పయ్యావుల కవితకు రూ.60వేలు, ఐలాపురం పర్శరాములుకు రూ.30వేలు, బొడపట్ల నాగలక్ష్మికి రూ.22వేలు, గుర్రం గోపాల్‌కు రూ.10వేలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ భైరినేని రాము, ప్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణగౌడ్, శ్రీరాముల వెంకటేశ్, బొల్లవేని అనిల్, మాసిని మధు, ఎల్లయ్య, పర్శరాములు, బాలరాజు, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ పంపిణీ చేశారు. నాయకులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేటలో చెక్కులు అందిస్తున్న నాయకులు

ఎల్‌వోసీ అందజేత

గంభీరావుపేట: దమ్మన్నపేటకు చెందిన గాదం ప్రిన్సి వైద్య చికిత్సలకు రూ.1.50లక్షల ఎల్‌వోసీని నిమ్స్‌లో కాంగ్రెస్ నాయకుడు, రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు అరుట్ల అంజిరెడ్డి అందించారు. ప్రిన్సికి గుండె సంబంధిత చికిత్సకు ప్రభుత్వం నుంచి ఎల్‌వోసీని ఇప్పించామన్నారు. కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

రేషన్ డీలర్ నియామకానికి రాత పరీక్ష

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్డీవో పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్‌డీలర్ల నియామకానికి ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత పరీక్ష నిర్వహించారు. ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న 16 రేషన్ దుకాణాలకు 110 మంది దరఖాస్తు చేసుకోగా.. 102 మంది హాల్ టికెట్లు తీసుకున్నట్లు తెలిపారు.

మన్‌కీ బాత్ వీక్షణ

వేములవాడ: ప్రధాని మోదీ నిర్వహిస్తున్న మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తన నివాసంలో ఆదివారం వీక్షించారు. దేశ ప్రజల అవసరాల మేరకు మేలైన సంస్కరణలు తీసుకొస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ పనితీరును మెచ్చుకున్నారు. ప్రపంచ దేశాలకు దీటుగా భారత్‌ను తీసుకెళ్లేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి వెళ్లేందుకు ఎంపీ బండి సంజయ్‌కుమార్ మంజూరు చేసిన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేపీ నాయకులు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎంపీ నిధులు మొదట విడతగా రూ.4లక్షలు మంజూరు చేశారు. మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నంది నరేశ్, నాయకులు పారిపల్లి సంజీవరెడ్డి, బుర్క వేణు, డీటీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.